# వైద్యుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డిటౌన్, జూలై 13: కామారెడ్డి జిల్లాకేంద్ర ఆసుపత్రి పరిధిలో గల ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేసేందుకు వైద్య పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ అజయ్‌కుమార్ సోమవా రం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డిలో 1, బాన్సువాడ 1, ఎల్లారెడ్డి 2, దోమకొండలో 1, మొత్తం 5 పోస్టులకు గాను ఈ నెల 17వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రక్రియ చేపడుతామని తెలిపారు. ఎంబీ బీఎస్ పూర్తి చే సుకున్న వైద్యులు అర్హులని తెలిపారు. వివరాలకు కామా రెడ్డి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.